## లంక గ్రామాల్లో విపత్తులపై అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మన్మోహన్ సింగ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పిల్లంక పంచాయతీ కొత్తలంకలో మంగళవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం విపత్తుల సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డి ఆర్‌ఎఫ్ విజయవాడ 10 వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కోవాలని సూచించారు. వృద్ధులు, వికలాంగులను సురక్షిత ప్రాంతాలకు తరలించే పద్ధతులు వివరించారు.

# 104 సిబ్బంది వేతన వెతలు

- మూడు నెలలుగా జీతాలు పెండింగ్
- పని ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

108 ఉద్యోగులు వేతన వెతలు ఎదుర్కొంటున్నారు. గత 3 నెలలుగా వేతనాలు బకాయిలు ఉన్నాయి. దీంతో కుటుంబ పోషణకు అప్పులతో అవస్తలు పడుతున్నారు. ఒక వైపు పెరుగుతున్న పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక సమస్యలు వారిని చుట్టుముడుతున్నాయి. గట్టిగా నిలదీస్తే పైస్థాయిలో వేధింపులు తప్పడం లేదు. ఇలా శారీరకంగా, మానసికంగా, ఆర్థికపరంగా సిబ్బంది సమస్యలతో సతమతం అవుతున్నారు. తీరిక లేని విధులతో 108 అంబులెన్స్ సిబ్బంది సతమతం అవుతున్నారు. నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇవ్వాల్సి ఉంది. సిబ్బంది కొరతతో సెలవులు మంజూరు చేయడం లేదు. కనీసం ఆఫ్‌లు ఇవ్వడం లేదు. విరామం లేకుండా విధులు నిర్వహిస్తుండడంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు రెండు లేక మూడు నెలలకోసారి ఇవ్వటంతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. కుటుంబ పోషణకు కష్టాలు పడుతున్నారు. సిబ్బందిపై వేధింపులు అధికమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రశ్నిస్తే అదనపు విధులు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు.

**ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

జిల్లాలో 108 సిబ్బందికి తక్షణమే బకాయి వేతనాలు విడుదల చేయాలి. ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలి. వాహనాలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహించి కండిషన్లో ఉండేట్లుగా చర్యలు చేపట్టాలి. కార్మిక చట్టాలకు అనుగుణంగా 8 గంటల పని విధానం అమలు చేయాలి

- ఎన్.బలరామ్, 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు.

**ఉమ్మడి జిల్లాలో బకాయిలు రూ. కోటి పైమాటే**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో 160 వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల్లో దాదాపుగా 300 మంది వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మూడు కేటగిరీలుగా తొలి కేటగిరికి రూ.18 వేల నుంచి రూ.20 వేలు, మరొక కేటగిరీకి రూ.23 వేల నుంచి రూ.25 వేలు, ఇంకొక కేటగిరీకి రూ.28 వేల నుంచి రూ.30 వేల చొప్పున వేతనాలు చెల్లిస్తున్నారు. మూడు నెలల వేతనాలు రూ.కోటిపైనే బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్క వాహనానికి 5 మంది చొప్పున కనీసం 340 మంది సిబ్బంది పని చేయాల్సి ఉంది. ఒక మండలంలో వాహనం అందుబాటులోకి లేనట్టయితే మరో మండల వాహనాన్ని పంపుతున్నారు. ప్రతి వాహనానికీ నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇద్దరు పైలెట్‌లు, మరో ఇద్దరు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు సేవలందిస్తున్నారు. పగటి వేళల్లో ఇద్దరు, రాత్రి వేళల్లో ఇద్దరు వంతున విధులు నిర్వహిస్తున్నారు. రెండు వాహనాలకు వచ్చేసరికి పది మంది సిబ్బంది ఉండాలి. అంటే నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇచ్చినప్పుడు అదనంగా ఉండే ఇద్దరు సిబ్బంది విధుల్లో ఉంటారు. పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవటంతో పని ఒత్తిడి పెరుగుతోంది.

**పని ఒత్తిడి మరో వైపు ఆర్థిక సమస్యలు**

ప్రస్తుతం రెండు వాహనాలకు 8 మంది సిబ్బందితోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. దానివల్ల ఆఫ్‌లు లేకుండా పోతున్నాయి. సెలవులు ఇవ్వడం లేదు. సిబ్బంది నిత్యం విధుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తీరిక లేకుండా సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. ప్రతి మండలంలో 108 వాహనాలు అందుబాటులో ఉండాలి. అత్యవసర సమయాల్లో సేవలందించాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజమహేంద్రవరం అమలాపురం వంటి జిల్లా కేంద్రాల నుంచి ప్రతిరోజూ 5 లేక 6 వాహనాలు కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. ఏరియా ఆస్పత్రి నుంచి రిఫర్ చేసే కేసులకు ఆసుపత్రి సొంత వాహనాలు వినియోగించుకోవాలి. సొంత వాహనాలు లేకపోవడంతో 108లో కాకినాడ పంపుతున్నారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ఆస్పత్రులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రతిరోజు ఒక్కో ఆస్పత్రి నుంచి కనిష్ఠంగా నాలుగు కేసులను కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. ఇలా 108 వాహనాలు ఇప్పుడు రిఫర్ కోసమే ఉప యోగపడుతున్నాయి. ఫలితంగా అత్యవసర సమయాల్లో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 108 సిబ్బందికి అత్యవసర విభాగాలుగా గుర్తించేవారు. క్రమం తప్పకుండా వేతనాలు మంజూరు చేసేవారు. ప్రతినెలా సిబ్బందికి వేతనం సక్రమంగా ఇవ్వడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వకపోవడంతో సిబ్బంది నిర్వాహకులను ఒత్తిడి చేయలేని పరిస్థితి నెలకొంది.

సమస్యలపై ఆందోళన చేస్తున్న 108 ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

## అవినీతికి పాల్పడిన వారిని ఉపేక్షించం : మంత్రి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఇతరులు

గత ప్రభుత్వం అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ఎయిమ్స్ ఫర్ సేవ సంస్థ ద్వారా రూ.1.20 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లా డుతూ సమాజ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దయానంద సరస్వతి ఎయిమ్స్ ఫర్ సేవ ద్వారా అనాధలకు, నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించేందుకు దేశంలో 101 హాస్టల్స్ నిర్మిం చారన్నారు. మన రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల్లో 13 హాస్టల్ నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి ఒక్కొక్కటిగా బయట పడుతుందన్నారు. చేసిన అవినీతి బయటపడు తుందనే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆయా శాఖలకు సంబంధించిన ఫైళ్లను దగ్ధం చేస్తున్నారని ఆరోపించారు. మైనింగ్, ఇసుక, మద్యం పాలసీలలో వేలకోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, దీనిపై సిఐడి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి ద్వారా 16,800 పోస్టులకు నోట ిఫికేషన్ ఇచ్చామన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా నైపుణ్యాలను గుర్తించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం స్థానిక నెయిలి పేటలో మత్స్యకారులు మంత్రి రవీంద్రను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ, జనసేన ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాత్సవాయి సూర్యనారాయణ రాజు, స్థలదాత, న్యాయవాది శిడగం శివ, నిర్వాహకులు పాల్గొన్నారు.

## కేసులను ఎదుర్కోవడానికి సిద్ధం: ద్వారంపూడి

ప్రజాశక్తి - కాకినాడ

అధికార అహంకారంతో వ్యవహరించడం సరికాదని, చట్టబద్ధంగా కేసులను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంఎల్‌ఎ వనమాడి కొండ బాబుకు ఆయన బహిరంగ లేఖను రాశారు. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. తాను ఎటువంటి బియ్యం వ్యాపారం చేయడం లేదని, కొండబాబు వల్ల 30 వేలమంది కార్మికులు నష్టపోతున్నారని ఆయన ఆ లేఖలో ప్రస్తావించారు. నగర ప్రజలు ఎంతో విశ్వాసంతో ఎంఎల్‌ఎగా కొండ బాబును గెలిపించారని, ఆ అవకాశాన్ని ప్రజల కోసం కాకుండా కక్షసాధింపు చర్యలు, నిరాధారమైన ఆరోపణలతో తనపై తన ఆక్రోషాన్ని ప్రదర్శిస్తూ తప్పుడు కేసులు పెట్టించేందుకు సమయాన్ని వెచ్చించుకోవడం దేనికని ప్రశ్నించారు. రాజకీయ కక్షలు ప్రేరేపించేలా కాకినాడలో కొత్త ఒరవడికి ఎంఎల్‌ఎ కొండబాబు శ్రీకారం చుడుతున్నారని దుయ్యబట్టారు. ఇటువంటి ధోరణి ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ఏమైనా ఆధారాలు ఉంటే వాటిని బహిరంగ పరిచి ఎన్ని కేసులు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. చట్టబద్ధంగా ఎలాంటి కేసులనైనా ఎదుర్కొంటానని అన్నారు. నగరంలో గంజాయి నిర్మూలనకు ఎంఎల్‌ఏగా దృష్టి పెడితే మంచిదని, అందుకు తన సహకారం అందిస్తానని అన్నారు. ఉప్పలంక వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక నిలువలు ఎలా బయటకు పోయాయి? పిడిఎస్ బియ్యం వ్యవహారంలో కొండబాబు ఎవరెవ్వరికి సహకారం అందిస్తున్నారు? ఆయిల్ మాఫియాలో కొండబాబు బంధువులు చేస్తోన్న దురాగతాలు ఏమిటి? ప్రభుత్వాస్పత్రి వెనుక ఓ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల స్థలాన్ని ఎవరు కబ్జా చేశారు ? కాకినాడలో సంపాదించిన అవినీతి సొమ్మును కొండబాబు హైదరాబాద్ సహా ఎక్కెడెక్కడ పెట్టుబడులు పెట్టారో అనే విషయాన్ని కూడా త్వరలోనే బహిరంగ పరుస్తానని ఆ లేఖలో స్పష్టం చేశారు.

## విజ్ఞానదాయకంగా అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎలక్ట్రానిక్ విభాగం 'ది హ్యూమన్ ఫాక్టర్ ఇన్ సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై అతిథి ఉపన్యాసంను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్ తెలిపారు. ఈ సదస్సులో శ్రీ చైతన్య మాట్లాడుతూ ఇంటర్నెట్ యుగంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరమన్నారు. ఎలక్ట్రానిక్ విభాగాధిపతి డాక్టర్ ఆర్‌వివి.కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ సైబర్ సెక్యూరిటీ కోర్స్ ఉపయోగాలు వాటి వల్ల వచ్చే ఉద్యోగాలు అందిపుచ్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం ఎలక్ట్రానిక్ విభాగం గెస్ట్ లెక్చరర్ కోఆర్డినేటర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ వి. ప్రీతి, వ్యాఖ్యాతగా అసోసియేట్ ప్రొఫెసర్ ఎ. రమా వసంత వ్యవహరించారు.

## అక్రమ కేసులను ఎత్తివేయండి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందకు చర్యలు తీసుకోవాలని యువ న్యాయ వాది పండు తిరగటి మంత్రి లోకేష్‌ను కోరారు. మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో లోకేష్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఈ సందర్భంగా పండు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కక్ష పూర్వకంగా పైశా చికత్వంతో మాపై పెట్టిన కేసులను తొలగించాలని, అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో యువతకి అవకాశం ఇవ్వాలని కోరారు.

లోకేష్‌ను కలిసిన న్యాయవాది పండు

## సెప్టెంబర్ ఒకటి నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - సామర్లకోట

భూ సమస్యల పరిస్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత అంశాల ప్రకారం భూముల రీ సర్వే విషయంలో గతంలో జరిగిన పొరపాట్లు పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులు ఎంతగానో ఉప యోగ పడతాయన్నారు. దేవాదాయ భూముల ఆక్రమణలు, ఒకరి భూములు మరొకరి సర్వేలో కలిసి పోవడం, వంటి అన్ని సమసలపై ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 45 రోజులు పాటు జరిగే ఈ సదస్సులు పెద్ద గ్రామాల్లో ఒక రోజు, చిన్న గ్రామాల్లో ఒక పూట చొప్పున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను మండల పరిధిలోని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేశవ్యాప్త బంద్ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - కరప

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం జరుగుతున్న దేశవ్యాప్త బంద్‌కు సహకరించాలని మండల మాల మహానాడు నాయకులు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. దేశవ్యాప్త బంద్‌లో భాగంగా బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు, కార్యాలయాలను మూసి బందకు సహకరించాలని చిన్నం వెంకటేశ్వరరావు, ఎస్.రాజేష్, వీర రాఘవులు కోరారు.

## కొనసాగుతున్న ప్రజా సంఘాల నిరసనలు

**కోల్‌కత్తా జూనియర్ డాక్టర్‌పై జరిగిన దారుణాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాలు, ప్రజలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం కొనసాగాయి. ఆ దారుణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.**

ప్రజాశక్తి - యంత్రాంగం

**కాకినాడ** ఎస్‌ఎఫ్‌ఐ, ఎపి జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పి సెంటర్ నుంచి బాలాజీ చెరువు సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు నుంచి దేవాలయం వీధి మీదుగా నిరసన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రియా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయ రాంబాబు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగా సూరిబాబు, జూనియర్ డాక్టర్ల అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్నా మహిళలపై అకృత్యాలు ఆగడం లేదన్నారు. కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన దారుణానికి కారకులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పణి, మహిళా కార్యదర్శి అమృతవల్లి, జూనియర్ డాక్టర్లు రూహీ, గాంధీ, రాజశేఖర్, ఎస్‌ఎఫ్‌ఐ గ్లర్స్ కన్వీనర్ చిన్ని పాల్గొన్నారు. అలాగే స్థానిక జిజిహెచ్ వద్ద జూనియర్ డాక్టర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని న్యాయవాదులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ క్యాక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు కార్యదర్శి చెక్క శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి, జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటలక్ష్మి జి.భూలక్ష్మి కె.నాగజ్యోతి, బి.గంగాభవాని పాల్గొన్నారు. **కాజులూరు** మండలంలోని గొల్లపాలెం జడ్‌పి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ డాక్టర్‌పై జరిగిన దారుణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల మహిళా అధ్యక్షురాలు డి.మిన్నీకుమారి మాట్లాడారు. ఈ క్యాక్రమంలో యుటిఎఫ్ మహిళా కార్యదర్శి అమ్మాజీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భానుప్రకాష్, గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గౌతమీ, సాపే శ్రీనివాస్ పాల్గొన్నారు. **పెద్దాపురం** పిడిఎస్‌యు (విజృంభణ)ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్‌కెబిఆర్ జూనియర్ కళాశాల నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకూ విద్యార్థులు ప్రదర్శన, అనంతరం మానవహారం నిర్వహించారు. **తాళ్లరేవు** స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి చెరువు గట్టు సెంటర్ వరకూ స్కీమ్ వర్కర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కీమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ఈశ్వరిభాయి, పిల్లి ఆదిలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కీం వర్కర్లు మంగామని, రత్నకుమారి, గోవిందమ్మ, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వళ్ళు రాజబాబు, గోపాలకృష్ణ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఎంఆర్‌సి భవనం నుంచి బాలాజీ సౌత్ సెంటర్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నేత మెతకాని రాంబాబు, నాయకులు కె.భాగ్యజ్యోతి, జి.శారద, జె.సోమరాజు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** స్థానిక వలస పాకల సుందరయ్య కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు కాంద్రేగుల సాయి, శివమ్మ, లోకనాథం నీలయ్య పాల్గొన్నారు.

కాజులూరులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ

కాకినాడలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

## శాస్త్రీయ ఆలోచన విధానంపై సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

సదస్సులో మాట్లాడుతున్న బుద్దా శ్రీనివాస్

జాతీయ సైంటిఫిక్ టెంపర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శాస్త్రీయ ఆలోచన విధానంపై అవగాహన సదస్సు జరిగింది. ఎసిటి సైన్స్ సెంటర్, పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్, సైంటిఫిక్ మెథడ్, సైంటిఫిక్ పర్సెప్షన్, సైంటిఫిక్ హ్యాబిట్, సైంటిఫిక్ లిటరసీ వంటి అంశాలపై సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జంతు ప్రేమికుడు నవీన్ నాని, హెచ్‌ఎం రవీంద్ర, చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్‌కుమార్, రాజీవ్ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

కమిషనర్ రామారావు

పట్టణంలో ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం ప్రారంభం అయిందని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులు అందరూ వారి పరిధిలో ఇంటింటికీ వచ్చి కొత్త ఓట్ల నమోదు, సవరణలు, చిరునామా, ఫోటో మార్పులు చేస్తారన్నారు. జనవరి ఒకటి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, అలాగే తప్పులు, చిరునామా, ఫోటోలు మార్పులు, తొలగింపులకు ఈ కార్యక్రమం ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## దోమల నివారణపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - పెద్దాపురం, కాకినాడ రూరల్

పెద్దాపురం మండలంలోని పులిమేరు పిహెచ్‌సి పరిధిలోని తిరుపతి, చదలాడ చంద్రమాంపల్లి గ్రామాల్లో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జ్వర పీడితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ యుఎస్ఎస్.శ్రావణి, డాక్టర్ బివైఎం. దీపిక పర్యవేక్షణలో వైద్య శిబిరాలు నిర్వహించారు. జి. రాగంపేట సమీపంలో ఉన్న చెరువులో గంభూషియా చేపలను వదిలారు. అలాగే స్థానిక మరిడమ్మ గుడి సమీపంలోని మానోజి చెరువు, పాండవుల మెట్ట వద్ద ఉన్న చెరువుల్లో గంబూచియా చేపలను కమిషనర్ పద్మావతి చేతుల మీదుగా వదిలారు. కాకినాడ రూరల్ మండలంలోని సర్పంవరం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐడిఎ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ అడ్డాల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, ఎస్.శ్రీ నగేష్, రాజా పాల్గొన్నారు.

పెద్దాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

## నాటక దర్శకుడు వెంకయ్యనాయుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వెంకయ్యనాయుడు

సాంఘిక నాటకాల దర్శకుడు, నాటకాలలో సినీ నటుడు దివంగత రావు గోపాలరావు సహచర నటుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులు రోళ్ళ వెంకయ్య నాయుడు(86) మంగళవారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి గ్రామ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి గిరిబాబు, పంతగడ నాగేశ్వరరావు, కోశాధికారి రెడ్డి బాబు, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, టిడిపి నాయకులు కట్టా త్రిమూర్తులు, గంజా సూరిబాబు, వాకపల్లి చిరంజీవి సంతాపం వ్యక్తం చేశారు.

## సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి - కాకినాడ

గత వైసిపి ప్రభుత్వం పక్కన పెట్టిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కూటమి ప్రభుత్వం పున్ణప్రారంభించాలని ది కాకినాడ ఏరియా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు కోరారు. మంగళవారం స్థానిక గ్లాస్ హౌస్ సెంటర్లో లక్ష్మీ గణపతి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ బోర్డు నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, కూటమి ప్రభుత్వం కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఆ నిధులను బోర్డుకు జమ చేసేలా చరక్యలు తీసుకోవాలని కోరారు. కాకినాడ జిల్లాలో 2070 క్లైమ్స్ పెండింగ్లో ఉన్నాయని, సుమారు రూ.5.70 కోట్ల నిధులు మంజూరు చేయాల్సివుందని అన్నారు. అనంతరం లక్ష్మీ గణపతి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్లాస్ హౌస్ సెంటర్ గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు, అధ్యక్షుడిగా ఆర్.చిన్నరాజు, ఉపాధ్యక్షుడిగా టిసాయి, ప్రధాన కార్యదర్శిగా కె.ప్రసాద్, సహాయ కార్యదర్శిగా కాశి, కోశాధికారిగా ఆర్.చక్రితోపాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంగంపేట మండలం సుభద్రపేట గ్రామంలో జరిగిన ఈ ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు పి.ప్రశాంతి, ఎం.శేషసాయి పాల్గొని ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు.

**కార్టూ'నిజం'**




## జెఎన్‌టియుకె ప్రతిష్టను కొనసాగించాలి

జెఎన్‌టియుకె వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రామ్మోహనరావు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రతిష్టను మరింత తగా పెంచాలని ఆ దిశగా వివిధ విభాగా ధిపతులు, అధ్యాపకులను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహన్‌రావు పిలుపు నిచ్చారు. మంగళ వారం జెఎన్‌టియుకె 17వ వార్షికోత్సవ దినోత్సవ సభ జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 1946లో ఇంజనీరింగ్ కళాశాలగా ఆవిర్భవించిందని ఆ తర్వాత 2008 నుంచి యూనివర్సిటీగా ఉన్నత స్థాయికి ఎదిగింద న్నారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి వారు ఆయా రంగాలలో రాణించేందుకు తపన పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు ప్రసంశ పత్రాలను అందజేసి చిరు సత్కారాలతో జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జ్ విసి కెవిఎస్‌జి. మురళీకృష్ణ, కాకినాడ సీపోర్ట్స్ సిఒఒ ఎం.మురళీధర్, ప్రొఫెసర్లు పి.సుబ్బారావు, వి.రవీంద్ర, డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న అల్లూరి శ్రీనివాస్

## విద్యతోపాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి విద్యార్థి విద్యతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని విశ్వ మానవతా సంస్థ ఫౌండర్ ఛైర్మన్ అల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం 'విద్యార్థి జీవన వికాస మార్గదర్శిని' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించటం, తెలుసుకోవడం, పరిశీలించి నేర్చుకోవటం, ఆలోచించి అభ్యసించడం, అర్థం చేసుకుని ఆచరించటం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా యోగా క్యాలెండర్లు, విద్యార్థి విజయానికి రాజ పదం అనే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ మానవతా సంస్థ ప్రతినిధులు పెమ్మాడి వీరభద్ర వర్మ, మౌనిక, నవోదయ ఉపాధ్యాయులు చక్రవర్తి, వి.వెంకట రమణ, ఆర్‌పి.సింగ్, ప్రేమలత, శార్వాణి, పిఇటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## ఆసుపత్రిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని అరట్లకట్ట గ్రామానికి చెందిన ఏడిద శేషగిరిరావు(55) కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 10 రోజుల క్రితం ఇంటిలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని విషపురుగు కుట్టింది. ఆ భాగంలో దురదరావడంతో పుండు ఏర్పడింది. దీంతో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం అందించారు. ఈ నెల 14న ఇంటి వద్ద అతనికి ఫిట్స్ రావడంతో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సోమవారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులు తెలిపారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి, ఆత్రేయపురం

మండలంలోని బంగారయ్యపేట గ్రామ శివారున పేకాట స్థావరంపై ఎస్ఐ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.11,700 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే ఆత్రేయపురం మెయిన్ రోడ్ సమీపంలో ఒక బిల్డింగులో మంగళవారం పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. ఈ దాడులలో ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి రూ.40 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రసాద్' పథకం కింద దేవాలయాలను అభివృద్ధి చేపట్టే విధంగా ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ మీద సమీక్ష నిర్వహించారు. జిల్లాలలో దేవాదాయ శాఖ పరిధిలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి, ఆయా దేవాలయాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు, దేవాలయాల నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా అన్న అంశాలపై అధికారులను ఆరా తీశారు. జిల్లాలో సుమారు 216 ఎకరాల దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయని అధికారులు తెలుపగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ స్కీమ్ కింద జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలను అభివృద్ధి చేపట్టే దిశగా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలన్నారు. పెద్ద మొత్తంలో ప్రసాదాలు తయారు చేస్తున్న దేవాలయాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి నాణ్యతను పరీక్షించాలన్నారు. దేవాలయ భూములు కౌలు చేస్తున్న రైతులు నిర్ణీత సమయంలో కౌలు చెల్లించేలా , గత బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవవర్ధన్ రెడ్డి, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఎం. లక్ష్మీనారాయణ, అమలాపురం మున్సిపల్ కమిషనర్ మనోహర్, అంతర్వేది ఇఒ సత్యనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రికార్డుల పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

సిసి టివి కెమెరాల ద్వారా జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డు రూములను పర్యవేక్షించే దిశగా కంట్రోల్ రూము ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారంకలెక్టరేట్లో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలు, కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేసే అంశంపై సంబంధిత అధికారులు, ఎస్ ఎన్ఆర్ఇడేటా ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల్లోని (తహశీల్దార్ కార్యాలయాలు) రికార్డు రూములు, సంక్షేమ హాస్టల్లు, ఇసుక రీచ్ లు, ఇసుక నిల్వ కేంద్రాలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసి అమలాపురం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన ఇంటర్నెట్ విద్యుత్ సదుపాయాలను కల్పించాలని ఆయన అన్నారు. ఆగస్టు 23వ తేదీ లోపు సిసి టివిల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి నివేదికను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి ఇండస్ట్రీస్ శివరామకృష్ణ, ఎస్ఎన్ఆర్ఇ డేటా ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధి వి.విష్ణు రాజు, కలెక్టరేట్ ఎన్ఐసి సిబ్బంది గౌతమ్, కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ ఇంజినీరింగ్ సిబ్బందికి టెక్నికల్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-అమలాపురం

ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎఐఐబి) టెక్నికల్ అడ్వైజర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ సిబ్బందికి సిసి, బిటి రోడ్స్ నిర్మాణ మెలకువల పై మంగళవారం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి పిఆర్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొంటూ క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఇంజినీరింగ్ పనులు నాణ్యత తో నిర్మించాలన్నారు. మరో అడ్వైసర్ నరసింహారావు సివి యాప్ లపై అవగాహనా కల్పించారు. ఎపిపిఆర్‌డి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ అన్యం రాంబాబు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ పిఐయు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో జరపడం, నూతన సాంకేతికత పై సీనియర్స్ వచ్చి శిక్షణ ఇవ్వడం జిల్లా పిఆర్ సిబ్బంది అదృష్టం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పిఆర్ఇఇ చంటిబాబు డిఇ ఇఇలు రాజకుమార్, ఎఇఇ కొండా, సత్యనారాయణ, కాంట్రాక్టర్స్ ఆంజనేయ రెడ్డి,వీరరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు సుమారు 100 మంది పాల్గొన్నారు.

## విలీనంపై పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న దూసర్లపూడి

నగర పాలక సంస్థలో విలీనం చేయాలని కోరుతూ రమణయ్యపేట గ్రామ ప్రజలు పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని తీర్మాణం జరిగింది. పౌర సంక్షేమ సంఘం పిలుపు మేరకు మంగళవారం రాయుడు పాలెం పార్క్ వద్ద టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రమణయ్య పేట అభివృద్ధి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పౌరసమావేశం జరిగింది. ఈ సమావేశంలో పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు మాట్లాడారు. రమణయ్య పేట పారిశ్రామిక కేంద్రంగా వృద్ధి చెందిందని కార్పోరేషన్‌లో విలీనం వలన మరింత ప్రగతి సాధ్యమవుతుందన్నారు. 20వేల జనాభా కలిగిన రమణయ్యపేట మౌలిక పౌరసౌకర్యాల ప్రగతి కొల్పోయిందన్నారు. విలీనం కోరుతూ ఇంటింటి నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో కొత్తపల్లి నూకరాజు, ఇబ్రహీం, యువరాజు, కసిలంక సూరిబాబు, చింతపల్లి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక హార్బర్‌పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్షల అట్టలు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ క్లబ్ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి శ్రీదేవి, సభ్యురాలు మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మారథాన్ రెడ్ రన్‌లో ఎంఆర్ కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి - పెద్దాపురం

డిస్ట్రిక్ట్ లెప్రసీ, ఎయిడ్స్, టిబి నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా క్రీడల మైదానం కాకినాడలో మంగళవారం జరిగిన యూత్ ఫెస్ట్ 2024 - 25 మారథన్ 5 కిలోమీటర్ల రెడ్ రన్‌లో పెద్దాపురం మహారాణి కళాశాల బికామ్ విద్యార్థి కె.స్వామి ప్రథమ విజేతగా నిలిచాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా విజేతకు రూ.7 వేల నగదు బహుమతి అందకున్నాడని చెప్పారు. విజేతను ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, అధ్యాపకులు, సిబ్బంది అబినంధించారు.

## కొవ్వూరులో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని కొవ్వూరులో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని జనసేన పార్టీ రూరల్ మండలఅధ్యక్షులు కరెడ్ల గోవిందరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు గాళ్ళు టీకాలు శారు. సుమారు 36 పశువులకు వివిధ రకాల గర్భకోసవ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌డిపి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దినకర్, పండూరు, తిమ్మాపురం పశు వైద్యులు తలాటం సురేష్, రాజ్యలక్ష్మి, ఎపిఎల్‌డిఎ నుంచి డాక్టర్ టివి.కల్యాణి పాల్గొని వైద్య సేవలందించారు.

## నేడు మరిడమ్మ హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయ హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కిస్తామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన ఇన్‌స్పెక్టర్, ఆలయ, పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కిస్తారన్నారు.

## మంత్రి సుభాష్‌ను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మంగళవారం విజయవాడ మంత్రి పేషిలో అమలాపురానికి చెందిన టిడిపి నేతలు కలిశారు. ఈ సంబర్భముగా పలు అంశాలపై చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు అల్లాడ శరత్ బాబు ఉన్నారు.

## ఎంపీ హరీష్‌కు సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో ఎంపీ కార్యాలయంలో ఎంపీ హరీష్ మాధుర్‌నిఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం అయినవిల్లి నాగేంద్రకుమార్ గౌడ్, ఐవి.రామకృష్ణ, ఈరి ప్రసాద్, నార్గన శ్రీను, రేలంగి మధు, కనకలింగేశ్వరావు, శ్రీకాంత్, మార్గన నాగేంద్ర తదితరులు సత్కరించారు. కుమార్ శంకర్ గౌడ్ రాసిన ఆధ్యాత్మిక పుస్తకాలను ఎంపీకి బహూకరించి అభినందనలు తెలియజేశారు.

## అంధుల పాఠశాల్లో అన్నదానం

ప్రజాశక్తి-అమలాపురం

సినీ నటుడు చిరంజీవి ముందస్తు పుట్టినరోజు వేడుకలలో భాగంగా మంగళవారం అమలాపురం స్థానిక లూయిా అందుల పాఠశాల నందు మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు నల్లా చిట్టిబాబు, జాతీయ చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు యేడిద శ్రీను, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ నల్లా నాయుడు, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వర్రే శేషు, చిరంజీవి యువత సీనియర్ నాయకులు దాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నేషనల్ మీన్స్ కం మెరిట్ పరీక్షకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 6 లోగా వెబ్ సైట్ నందు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు నక్కా సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతు రూ.3.5లక్షల వార్షిక ఆదాయం లోపు కుటుంబాలలోని విద్యార్థులు దరఖాస్తులను సెప్టెంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికి ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన విద్యార్థులు రూ.50, బిసి, ఒసి విద్యార్థులు రూ.100 .రుసుము చెల్లించి అన్ లైన్ లో ఆధార్ కార్డు ప్రకారం నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఇఒ ఎం.కమల కుమారి తెలిపారు. ఈ అవార్డులకు ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల , హెచ్ఎంలు సుమారు 15 సంవత్సరాలు టీచింగ్ అనుభవం కలిగిన వారు ఈనెల 27 లోపుగా వెబ్ సైట్ నందు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

## CHANGE OF NAME

I, **MANGA KUMAR SWAMY,** S/o. Beeralah (late), 20-2-1, Sambashivarao peta, 4th Cross Street, Tummalava, Rajahmundry Urban, E.G.District, A.P., I have changed my name from **MANGA KUMAR SWAMY** (Old Name) to **MANGA KUMARASWAMY** (New Name). Hence forth Iam being called **MANGA KUMARASWAMY,** S/o. Beeralah (late), for all purpose.

## దస్తావేజులు పోయినవి

గండేపల్లి మండలం, గండేపల్లి గ్రామ కాపురస్తులు అయిన యరకారెడ్డి సుజాత, W/o. వెంకటరెడ్డి కి సంబంధించిన రిజిస్ట్రర్ కాబడిన దస్తావేజులు నెంబర్ 1044/1986, సర్వే నెంబర్ 398/2 ను తీసుకొని గండేపల్లి నుండి రాజానగరం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

నా అడ్రసు: **యరకారెడ్డి సుజాత**
భర్త: వెంకటరెడ్డి
సెల్: 98488 76643

**మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**M.V.O.P. 22/2024**

*Between:*
జోగి నాగ మల్లేశ్వరరావు -పిటీషనర్
మరియు
బొక్క నాగ వెంకట దుర్గాప్రసాద్
మరియు వగైరాలు -రెస్పాండెంట్స్

**R-2:** శ్రీ సత్య ఎంటర్‌ప్రైజెస్, Rep. by: మేనేజింగ్ పార్టనర్, ఆకుల రవికృష్ణ, D.No. 70-7-80/3D, GB Bank Colony, రవిచంద్ర ఎన్‌క్లేవ్, తోట సుబ్బారావు నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం **ది. 30-8-2024వ తేదీన శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గంll 10.30 నిllలకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను.

*వాయిదా: 30-08-2024*
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**శ్రీ సందెపు చిన వెంకటేశ్వరరావు**
**శ్రీ కుంచే శ్రీనివాసరావు**
అడ్వకేట్స్, అమలాపురం
సెల్: 98854 64893

## ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫిజియోథెరపీని పరిశీలిస్తునన ఎంఇఒ

ప్రతి మంగళ వారం నిర్వహించే ఫిజియోథెరపీని శారీరక వైకల్యం ఉన్న బాలల తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ బిఆర్‌కె.చౌదరి సూచించారు. మంగళవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని శారీరక వైకల్యం కలిగిన బాలలకు ప్రతివారం నిర్వహించే ఈ ఫిజియోథెరపీ ద్వారా సత్ఫలితాలు ఇస్తుందన్నారు. దీనిని బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు బి.అపర్ణ, హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్, బి.ఆనందరావు పాల్గొన్నారు.

## కౌమార దశలో వాహనాలు నడపరాదు

ప్రజాశక్తి - సామర్లకోట

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

కౌమార దశలో ఉన్న యువతీ, యువకులు ద్విచక్రవాహనాలను నడపరాదని, తల్లీదండ్రులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఎస్ఐ అడపా గరగారావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రతిభ విద్యా నికేతన్‌లో మాదక ద్రవ్యాలు, తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమార దశలో ఉండే యువతీ, యువకులు ద్విచక్రవాహనాలను నడపడం నిషేధమన్నారు. వారిని ప్రోత్సహిస్తే తల్లిదండ్రులకు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్‌వివిజి.ప్రకాష్, ప్రిన్సిపల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపల్ శ్రీగౌరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకటన

నా క్లయింటు తూ॥గోజిల్లా, రాజమహేంద్రవరం, తాడితోట అంబేద్కర్ నగర్ D.No. 45-41-6 కాపురస్తులు మండే రామకృష్ణ గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

రాజమహేంద్రవరం తాడితోట, శారద నగర్ D.No. 45-29-17 కాపురస్తులు తోలేటి పెంటయ్య గారి కుమారులు 1) తోలేటి ఈశ్వరరావు, 2) తోలేటి ప్రసాద్, 3) తోలేటి బంగారు రాజు, 4) తోలేటి రాజేష్, 5) తోలేటి చినబాబు వారి నుంచి ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని అమ్మజూపగా నా క్లయింటు సదరు ఆస్తిని కొనుగోలు చేయు నిమిత్తం క్రయ అగ్రిమెంటు పొందియున్నారు. కాగా ఈ ఆస్తి యొక్క డాక్యుమెంట్లు **No. 11645 / 2023** మరియు **11646/2023** Dt.11-10-2023 SRO, రాజమండ్రి నెంబర్లు గల ఆస్తిపై ఎవరికైనను ఏవిధమైన హక్కులు గాని, తనఖాలు గాని, హామీలు గాని, కోర్టు జప్తులు గాని మరియు ఇతరాత్ర లావాదేవీలు ఏవియైనను ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఈ దిగువ తెలియజేసిన అడ్రసుకు లిఖితపూర్వకంగా తెలియజేయవలసిందిగా తెలయజేయు చున్నాము. లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన లావాదేవీలు లేని నిష్పిత్తమైన ఆస్తియని భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ చేసుకొందురు. ఆ తదుపరి వచ్చిన క్లయిములు ఏవైననూ మా క్లయింటును బైండు చేయవని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

**ఆస్తి షెడ్యూలు**

తూర్పు గోదావరి జిల్లా, (శ్రీ రాజమండ్రి జిల్లా - రిజిస్ట్రారులోని, రాజమండ్రి అర్బన్ మండలం, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరిన మున్సిపల్ 26వ వార్డ, బ్రాడీపేట, కొనాల నూకరాజు లే-అవుట్ స్కీమ్‌కు చెందిన టి.యస్.నెం.1938/4 రు దాఖలా డోరు నెం. **45-29-17**రు గల తాటియాకుల పాక యిల్లును పూర్తిగా నేలమట్టం చేసి ఖాళీ స్థలంగా వున్నటువంటి చ.గ.150 లు స్థలంలో ఈశాన్యం మూల పై రెండు శెటిల్‌మెంట్ దస్తావేజు రీత్యా దఖలుపడిన ఏక ప్రతిగా చ.గ.30లు స్థలం అందలి డోరు నెం. 45-29-12రు గల జి+1 వేడయింటికి హద్దులు కొలతల వివరం.
**తూర్పు:** అ. 13-0 లు రోడ్డు, **దక్షిణం:** అ. 20-8 లు తోలేటి ఎరుకులమ్మ గారి ఆస్తి, **పడమర:** అ. 13-0 లు తోలేటి నాగేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం:** అ. 20-8 లు రోడ్డు.

**M.సూర్యమోహనరావు**
**B.మహేష్‌కుమార్**
అడ్వకేట్లు, తాడితోట రాజమండ్రి
రాజమండ్రి 20-08-2024 రాజమండ్రి 9494008816

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమండ్రి**
**I.A. No. 120 of 2024**
**I.P. No. 9 of 2024**

*Between:*
1. Boorn Poorna Venkata Prasad
2. Bura Indira
3. Bura Roopa Harika
4. Boora Anari
5. Sarvasiddi Vijaya Kumar

...Petitioners

AND

1. Nanndini Venkata Prasada Rao, S/o. Venkata Swamy Hindu Aged 56, Business, 86-10-5, Near Jakkampudi Ramamohanarao old street, tilak road, Rajahmundry
2. Rayavarapu Sarojini, W/o. Dr. RajendraPrasad, Hindu aged 65, business, 86-10-3, Near Jakkam pudi Ramamohanarao old street, tilak road, Rajahmundry
8. M.Siva prasad S/o Pullarao, Hindu Age 50 years, AC Showroom Beside Kotipalli Bus Stand Near Sonovision TV show room Rajahmundry
11. Eppili Chandra Sekhar, S/o. Apparao, Hindu Aged 45, Business and Finance, D.No. 64-15-70, Kakinada, East Godavari District
12. Sabbilla Jaggireddy, S/o Satyanarayana Reddy, Hindu Aged 47, Business and Finance, VRL Parcel Services, Station Road Annaparti, East Godavari District

...1, 2, 8, 11, 12 Respondents

పై నెంబర్ గ్రంథంలో మరియు I A 120 / 24 లో పైన తెలిపి Respondents 1, 2, 8, 11, 12 అనువార్లకు ఎన్ని మార్లు సమన్సు జారి చేసిననను ఉద్దేశ్యపూర్వకంగా Return చేయుచున్నందున Substitute service గా అమలుకు పై కోర్టువారు ఆర్డరు ప్రకారం **ది. 04-09-2024** ఉదయం **10.30** ని॥లకు మీరు గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేని ఎడల సదరు పిటీషన్ మీకు పరోక్షంగా తీర్మానించేరు.

**N.SRIHARI,** Advocate
Rajahmundry Rajahmundry
Dt. 20-8-24 Cell: 9396766247

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, పిఠాపురం వారి కోర్టులో**
**O.S. No. 15/2023**

*Between:*
1. కోలా శ్రీను
2. కోలా నాగేశ్వరరావు -వాద్లు

మరియు
వెంగలపూడి సత్యనారాయణ మరియు వగైరాలు -ప్రతివాద్లు

*To:*
**D-4:** వెంగలపూడి శ్రీ మజ్జి గౌరిశృతి, D/o. సత్యనారాయణ, డోర్ నెం. 5-12-29, ఫ్లాట్ నెం. 501, సాయి తులసి ఎన్‌క్లేవ్, సమితి ఆఫీసు వీధి, తుని మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్సు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 03-9-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

*వాయిదా: 03-9-2024*
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**చిన్నం సాయిబాబారెడ్డి,** అడ్వకేట్
డోర్ నెం. 3-16బి-6, శాంతినగర్
కాకినాడ, సెల్: 9440178894

**In the Court of the Vth Addl. District Judge, Rajamahendravaram**
**M.V.O.P. 416/2023**

*Between:*
Mutyala Mohan Kumar *...Petitioner*
AND
Seelaboyina Akhil and Others *...Respondents*

**R-1:** Seelaboyina Akhil, S/o. Vijaya Kumar, Hindu, aged 25 years, Driver - Cum - Owner of the Volkswagen Car bearing No: KA 02 MQ 1357, R/o. D.No. 23-17-10, Lalitha Nagar, Rajamahendravaram

పైన చూపబడిన R-1 కోర్టు ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకొనుచున్నందున పై కోర్టు ద్వారా ఆర్డరు ప్రకారము R-1 కోర్టు వారి ఎదుట **ది. 05-09-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** ప్రత్యక్షముగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపనిచో సదరు గ్రంధము వారికి పరోక్షముగా తీర్మానించబడును.

**కె.వరలక్ష్మి**
అడ్వకేట్, రాజమండ్రి

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, పిఠాపురం వారి కోర్టులో**
**I.A. No. 322/2023** in **O.S. No. 15/2023**

*Between:*
1. కోలా శ్రీను
2. కోలా నాగేశ్వరరావు -పిటీషనర్లు/ వాద్లు

మరియు
వెంగలపూడి సత్యనారాయణ మరియు వగైరాలు -రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు

*To:*
**R-4:** వెంగలపూడి శ్రీ మజ్జి గౌరిశృతి, D/o. సత్యనారాయణ, డోర్ నెం. 5-12-29, ఫ్లాట్ నెం. 501, సాయి తులసి ఎన్‌క్లేవ్, సమితి ఆఫీసు వీధి, తుని మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 03-9-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

*వాయిదా: 03-9-2024*
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**చిన్నం సాయిబాబారెడ్డి,** అడ్వకేట్
డోర్ నెం. 3-16బి-6, శాంతినగర్
కాకినాడ, సెల్: 9440178894

## యానాం వార్తలు

### కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

ర్యాలీలో పాల్గొన్న మల్లాడి

కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన దారుణాన్ని నిరసిస్తూ యానాం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, జిప్మర్ సిబ్బంది కొవ్వొతులు వెలిగించి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిజిహెచ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారుల మీదుగా సాగింది. దారుణానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాలను పరిశీలించిన మల్లాడి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆర్ఎఒ మునిస్వామితో కలిసి ప్రభుత్వ కళాశాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఎస్‌టిపిపి జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, హిస్టరీ అధ్యాపకులు లేరని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన పుదుచ్చేరి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్, సెక్రటరీలతో చరవాణిలో మాట్లాడారు. సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం స్థానిక మదర్ తెరిసా నర్సింగ్ కళాశాలలో ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా విద్యార్థులకు వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్థానిక డాక్టర్ వైయస్సార్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ఆయన పరిశీలించారు.

### రాజీవ్ గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక ఫెర్రిరోడ్డు రాజీవ్ పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి యానాం పరిపాలనాధికారి మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, ఎస్ఐ మురుగానందం, కెఎల్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**
**I.A. No. 554 of 2024, I.A. No. 570 of 2023, I.P. No. 11 of 1993**

*Between:*
1. Kurivella Subba Rao (Died)
2. Kurivella Satya Sriramulu, S/o. (Late) Subba Rao, Hindu, Aged 58 years, resident of D.No.3-177, Panchayat Street, Seethanagram Village and Mandal, E.G.District.
3. Kurivella Venkata Murali Krishna, S/o. (Late) Subba Rao, Hindu, Aged 53 years, resident of D.No.3-177, Panchayat Street, Seethanagram Village and Mandal, East Godavari District.
4. Kurivella Hari Babu, S/o. (Late) Subba Rao, Hindu, Aged 52 years, resident of D.No.3-177, Panchayat Street, Seethanagram Village and Mandal, E.G.District.
5. Kurivella Satya, Hindu, Aged 55 years, resident of D.No.3-177, Panchayat Street, Seethanagram Village and Mandal, East Godavari District.

*...Petitioners/Proposed L.Rs. of the deceased 19th Respondent in I.P.No.11 of 1993*

AND

1. M/s. Kurivella General Stores Seethanagaram, Rep. by Partners, K. Subba Rao & Venkataraju, Seethanagaram. **R1**
2. Kurivella Subba Rao, S/o. Venkata Swamy, Hindu, Aged 76 years, resident of Seethanagaram Village and Mandal, East Godavari District. **R2**
3. Kurivella Venkataraju, S/o. Venkata Swamy, Hindu, Aged 71 years, resident of Seethanagaram Village and Mandal, East Godavari District. **R3**
4. Kurivella Krishna Murthy, S/o. Subbarao, Hindu, Aged 56 years, resident of Seethanagaram Village and Mandal, East Godavari District. R4
5. Kurivella Venkataswamy, S/o. Subbarao, Hindu, Aged 56 years, resident of Seethanagaram Village and Mandal, East Godavari District. **R5**
6. Sri Venkata Krishna Oil Mills, Seethanagaram, Rep. by Partner Kurivella Naga Venkata Durga Satyavathi resident of Seethanagaram Village and Mandal, East Godavari District. **R6**
7. Peddinti Venkata Rao, Father's name not known, Hindu, Aged 80 years, Doctor, resident of Seethanagaram Village and Mandal, E.G.District. **R7**
8. Pasalapudi Veerraju, Hindu, Aged 90 years, Business, resident of Chelluru Village, Ramachandrapuram, Dr. B.R. Ambedkar Konaseema District. **R11**
9. Pasalapudi Chalapathi Rao, S/o. Veerraju, Hindu, Aged 70 years, Business, resident of Chelluru Village, Ramachandrapuram, Dr. B.R. Ambedkar Konaseema District. **R12**
10. Pasalapudi Narasimha Rao, S/o. Veerraju, Hindu, Aged 65 years, Employee, A.P.S.F.C., resident D.No.50-87-11, Madhuranagaram, Visakhapatnam, Visakhapatnam District. **R13**
11. Chirravuru Nageswara Rao, S/o. Veerabhadram, Hindu, Aged 61 years, Depot Manager, APS RTC, Kodada, Krishna District. **R14**
12. Kurivella Ratna Murtya Mani, W/o. Venkataswamy, Hindu, Aged 51 years, House Wife, resident of D.No.50-1-23, Jagannadapuram, Kakinadai District. **R15**
13. Obilisetti Satyanarayana Murthy, S/o. Venkateswara Rao, Hindu, Aged 50 years, Gold Merchant, Bheemavaram. **R17**
14. Obilisetti Venkateswarlu, Father's Name not known, Hindu, Aged 60 years, Gold Merchant, Bheemavaram. **R18**
15. Adabala Lakshmi Narayana, S/o. Satyanarayana, Hindu, Aged 65 years, Busines, resident of Seethanagaram Village and Mandal, E.G.District. **R19**
16. Kollepara Pallamurthy, S/o. Manikyala Rao, Hindu, Aged 55 years, Medical Shop, resident of Seethanagaram Village and Mandal, E.G.District. **R20**
17. Namburi Seetaramaraju, S/o. Rama Raju, Hindu, Aged 70 years, Cultivation, resident of Rajupalem Village and Mandal, E.G.District. **R21**
18. Dulla Aravalu, S/o. Mahalakshmi, Hindu, Aged 65 years, resident of Cultivation, Venkatakrishnapuram Village, Seethanagaram Mandal, E.G.District. **R22**
19. Thotla Narayudu, S/o. Reddeyya, Hindu, Aged 75 years, Cultivation, resident of Muggulla Village and Seethanagaram Mandal, E.G.District. **R23**
20. Kunala Ramakrishna, S/o. Penakelarao, Hindu, Aged 50 years, Business, Srilakshmi Venkateswara Hardware and Lock Syndicate, Khambamvari Street, Rajamahendravaram, East Godavari District. **R24**
21. Korukonda Laxminarayana, S/o. Sreerama Atchyuta Venkata Subba Rao, Hindu, Aged 55 years, SBI Employee, resident of D.No.13-2- 30, Mazid Street, Anakapalli. **R25**
22. Velaga Venkataramana, S/o. Balayya, Hindu, Aged 55 years, Business, Kotananduru, Tuni. **R28**
23. Korukonda Gangaraju, S/o. Satyanarayana Murthy, Hindu, Aged 80. years, Cultivation, Karnam Street, Near Girls High School, Kothapeta. **R30**
24. Kolluru Koteswara Rao, S/o. Venkateswara Rao, Hindu, Aged 65 years, Business, Eluru. **R31**
25. Kunala Panchamukhi Anjaneyulu, S/o. Nookayya, Hindu, Aged 50 years, Employee, Visakha Steel Plant Stores Department, Jaggayyapeta, Vijayawada, Krishna District. **R32**
26. Kunala Venkataramana, W/o. Venkata Ramayya, Hindu, Aged 50 years, House Wife, resident of D.No.23-16-31/1, Lalitha Nagar, Rajamahendravaram, East Godavari District. **R33**
27. Pullipudi Satyanarayana Murthy, S/o. Satyanarayana, Hindu, Aged 75 years, Business, resident of D.No.50-1-6, Main Road, Jagannadhapuram, Kakinada, Kakinada District. **R34**
28. Alavala Venkateswara Rao & Co. Rep. by Proprietor, Alavala Venkateswara Rao, Nalam Bhimaraju Street, Rajamahendravaram, E.G.District. **R35**
29. Songa Jocob, S/o. Rajaratnam, Hindu, Aged 66 years, Lecturer, Govt. Degree College, Seethanagaram Village and Mandal, E.G.Dt. **R37**
30. Kotha Venkata Ramana, a Regd. Firm by Partner, Kotha Raghuram, Khaidikotla Veedhi, Rajamahendravaram, East Godavari District. **R38**
31. Chatla Vasantha Kumari, W/o. Narasimha Murthy, Hindu, Aged 61 years, Property, Seethanagaram Village and Mandal, E.G. District. **R39**
32. Kotha Rama Krishna, S/o. Sree Ramulu, Hindu, Aged 45 years, Nil, Rajamahendravaram, East Godavari District. **R40**
33. Sekha Machara Rama Rao, S/o. Jagapathiramayya, Hindu, Aged 55 years, PET, Govt. High School, Seethanagaram Village and Mandal, E.G.District. **R41**
34. Sekha Mahalakshmi, Hindu, Aged 55 years, PET, Govt. High School, Seethanagaram Village and Mandal, East Godavari District. **R42**
35. Chatla Narasimha Murthy, S/o. Pattabhi, Hindu, Aged 51 years, Teacher, Govt. High School, Seethanagaram Village and Mandal, E.G.District. **R43**
36. Pochanapeddy Venkata Murali Krishna, S/o. Kameswara Rao, Hindu, Aged 60 years, Lecturer, Rajamahendravaram, E.G. Dist. **R44**
37. Nati Venkata Ratnam, S/o. Venkata Rao, Hindu, Aged 71 years, Cultivation, Peddapuram. **R46**
38. Grandhi Venkata Sivudu, W/o. Govindaraju, Hindu, Aged 46 years, Business, Peddapuram. **R47**
39. Pachipulusu Parvathi, W/o. Atchutaramayya, Hindu, Aged 51 years, Streedhana, Peddapuram. **R48**
40. Atmuri Rajesh, S/o. A.S.N. Veeranjaneyulu, Hindu, Aged 41 years, Business, resident of Peddapuram. **R49**
41. Chodisetti Venkata Satya Surya Durga Naga Tulasilakshmi, D/o. Chodisetti Rama Rao, Hindu, Aged 46 years, resident of Rajupalem Village, H/o. Seethanagram, East Godavari District. **R50**
42. Government of India, Rep. by Secretary, Finance Department, Sadar Adalat Court, New Delhi. **R53**

*...Respondents Nos. 1 to 7, 11 to 15, 17 to 25, 28, 30 to 35, 37 to 44, 46 to 50 & 53*

పై నెంబరు పిటిషన్ దావా గ్రంథ: నెంబరుకు సంబంధించి 2 టు 5 పిటిషనర్‌లను Proposed పార్టీలుగా చేర్చుట నిమిత్తం **ది. 03-9-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా అయి వున్నది. పైన తెలిపిన పిటిషన్‌లోని రెస్పాండెంట్స్ అందరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరయ్యి మీ సంజాయిషీ తెలుపుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

*వాయిదా తేది: 03-9-2024*
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
**సిహెచ్.కృష్ణ కిషోర్, ఎన్.కళ్యాణి**
అడ్వకేట్స్, రాజమహేంద్రవరం